

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



శనివారం 9 నవంబర్ 2024 | 6 పేజీలు


### ఆయిల్ ఫామ్ సాగుతో

# రైతులకు మేలు

- ఒక్కసారి నాటితే 30 సంవత్సరాల పాటు దిగుబడి వస్తుంది
- ఎకరాకు 57 మొక్కలు నాటవచ్చు
- ఏడాదికి ఎకరాకు 15 నుండి 17 టన్నుల దిగుబడి వస్తుంది.
- అవగాహన సదస్సులో రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం



**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు మేలు జరుగుతుందని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలం రైతు నగర్ లోని రైతువేదికలో ఆయిల్ పామ్ సాగుపై జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ., మన దేశం ఏటా రూ. లక్ష కోట్ల విలువైన వంట నూనెలను దిగుమతి చేసుకుంటుందని, ఇందులో అత్యధికం పామాయిలే అని, ఇంతకు ముందు ఆయిల్ పామ్ పంటకు కోస్తా, ఖమ్మం జిల్లాలోనే సాగుకు అనుకూలం అనేవారు కానీ నూతనంగా నేలలు, వాతావరణాన్ని పరిశీలించి తెలంగాణలోని మిగితా జిల్లాలలో సుమారుగా ఏడు లక్షల ఎకరాలు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమని నిర్ధారించారు. ఇందులో ఎకరాకు 57 మొక్కలు నాటవచ్చని, ఈ మొక్కలను ఒక్కసారి నాటితే 30 సంవత్సరాల పాటు (మిగతా 2లో)



### రాష్ట్రంలో పండించే బియ్యానికి

# మంచి పేరుంది

**- పౌరసరఫరా శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డి. ఎస్. చౌహాన్**

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

తెలంగాణ రాష్ట్రంలో పండించే బియ్యం కు మంచి పేరుందని, ఆ బియ్యం రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేయడం జరుగుతుందని పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి (మిగతా 2లో)



### జిల్లాలో 65వేల మెట్రిక్ టన్నుల

# ధాన్యం సేకరణ



**సూర్య, నిజామాబాద్ :**

- రైతులకు 48గంటల్లోపు బిల్లుల చెల్లింపులు
- జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ వెల్లడి

2లో

# పోలీస్ వ్యవస్థకే మచ్చ తెచ్చిన ఎస్.ఐ

**- స్టేషన్ బెయిల్ కొరకు రూ.20 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ వర్ని ఎస్సై**




**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

స్టేషన్ బెయిల్ కోసం 20 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు వర్ని ఎస్సై కృష్ణ కుమార్ పట్టుబడ్డారు. శుక్రవారం డిఎస్పి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్లు వేణు కుమార్, నగేష్, శ్రీనివాస్ బృందంతో కలిసి లంచం తీసుకుంటున్న ఎస్ఐ కృష్ణ కుమార్ ను ఆధారాలతో సహా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కొన్ని రోజుల క్రితం నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని వర్ని మండల కేంద్రంలో వైన్స్ దగ్గర జరిగిన గొడవలో సత్యనారాయణపురం గ్రామానికి చెందిన (మిగతా 2లో)


## విలేకరులు కావలెను

జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను

**నిజామాబాద్ జిల్లా**

◆డిచ్ పల్లి ◆సిరికొండ ◆ధర్పల్లి ◆నిజామాబాద్ ( సౌత్ ) ◆నిజామాబాద్ ( నార్త్ ) ◆నిజామాబాద్ రూరల్ ఆర్.సి. ◆నిజామాబాద్ అర్బన్ ఆర్.సి. ◆ఇందల్వాయి ◆బాల్కొండ మండలం ◆నందిపేట్ ◆వేల్పూర్ ◆బాల్కొండ ఆర్.సి. ◆జక్రాన్‌పల్లి ◆ఎర్గట్ల ◆ముప్కాల్ ◆డొంకోశ్వర్ ◆ఆలూర్ ◆వర్ని ◆రుద్రూర్ ◆చందూర్ ◆మోస్రా ◆సేలూర ◆పోతంగల్

**కామారెడ్డి జిల్లా**

◆బిచ్కుంద ◆జుక్కల్ మండలం◆మద్నూర్ ◆నిజాంసాగర్ ◆పిట్లం ◆నసరుల్లాబాద్ ◆పెద్ద కొడపగల్ ◆డోంగ్లీ ◆మహమ్మద్‌నగర్ ◆కామారెడ్డి మండలం ◆దోమకొండ ◆రామారెడ్డి ◆తాడ్వాయి◆పాల్వంచ ◆ఎల్లారెడ్డి రూరల్

అర్హతలు: 1. జర్నలిజంపై ఆసక్తి, 2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

సూర్య

ఆసక్తి గలవారు సంప్రదించగలరు

సెల్: 72070 10600, 98491 10524

# రాష్ట్రంలో పండించే బియ్యానికి మంచి పేరుంది

(మొదటి పేజీ తరువాయి)

డి.ఎస్. చౌహాన్ అన్నారు. శుక్రవారం రోజున కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన రాష్ట్రంలో పండించే ధాన్యం కు మంచి పేరు ఉందని, ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో పండించిన బియ్యం తిరిగి నిత్యావసర సరకుల పంపిణీ ద్వారా రాష్ట్రంలోని నిరుపేద ప్రజలకు పంపిణీ జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తితో పాటు క్వాలిటీ ను కూడా పెంచడం జరిగిందని తెలిపారు. మిల్లర్లకు వారి గత సి.ఎం.ఆర్. పనితీరును బట్టి పారదర్శకంగా ధాన్యం కేటాయించడం జరుగుతుందని తెలిపారు. మిల్లర్లు ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోకూడదని తెలిపారు. మిల్లర్ల సహకారంతో ధాన్యం సేకరించడం మిల్లింగ్ చేయడం జరుగుతున్నదని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలని, అదేవిధంగా ధాన్యాన్ని శుభ్రపరచి తేవాలని అన్నారు. పంట పూర్తిగా పండి కోతకు ఆస్కారం ఉన్నప్పుడే కోయాలని తెలిపారు. పచ్చిగా ఉన్నప్పుడు కోయడం మంచిది కాదని అన్నారు. ఆరబెట్టి తీసుకువచ్చిన ధాన్యాన్ని మంచి మద్దతు ధర కల్పించడం జరుగుతుందని, ఎలాంటి కోతలు చేయబడవని తెలిపారు. పచ్చిపంట కోయడం నేరమని ఆయన అభిప్రాయపడ్డారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతీ గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయడం జరుగుతున్నదని తెలిపారు. రైతుల వద్దకే ప్రభుత్వ యంత్రాంగం వస్తున్నారని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. అధికారులు నీతి నిజాయితీగా పనిచేయడం ద్వారా మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలను తీసుకువచ్చి కాంట అయిన మూడు, నాలుగు రోజుల్లోనే చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. నాణ్యమైన ధాన్యం ప్రతీ బస్తాలో 40.650 కిలోలుగా తూకం వేయడం జరుగుతుందని, రైతులు ఈ విషయాన్ని గ్రహించాలి తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ., జిల్లాలో 423 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సన్నరకం వడ్లు కొనుగోలుకు అవసరమైన చోట ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 51,480 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచామని తెలిపారు. రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ పత్రాలు అందజేశారని, గోనె సంచుల సమస్యలు లేవని తెలిపారు. అవసరమైన ఇంటర్మీడియట్ గోదాంలు అందుబాటులో ఉన్నాయని, ధాన్యం మిల్లులకు రవాణా చేసేందుకు 10 ట్రాన్స్ పోర్టర్లను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. జిల్లాలోని రాష్ట్రంలోనే రోల్ మాడల్ గా తీసుకువస్తామని తెలిపారు. ట్యాబ్ ఎంట్రీలు త్వరగా చేసేందుకు సంబంధిత వారికి తెలియపరుస్తామని అన్నారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే తెలుపుటకు టోల్ ఫ్రీ ఏర్పాటుచేయడం జరిగిందని, టోల్ ఫ్రీ లో వచ్చిన సమస్యలకు ఎప్పటికప్పుడు సమాధానాలు అందిస్తున్నామని తెలిపారు. ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ., జిల్లాలో ఇంటర్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల నుండి అక్రమ రవాణా అరికట్టేందుకు నిఘా పెట్టామని తెలిపారు. జిల్లాలోని రైస్ మిల్లర్లు మాట్లాడుతూ, రైతులను కాపాడుతూ, మరోప్రక్క ఇండస్ట్రీని కాపాడుకుంటున్నామని తెలిపారు. జిల్లాను రోల్ మోడల్ గా చేస్తామని అన్నారు. ధాన్యం నిల్వకోసం అవసరమైన గోదాములు, స్థలం ఉందని తెలిపారు. అనంతరం సదాశివనగర్ లోని కొనుగోలు కేంద్రాన్ని, బిక్నూర్ మండలం జంగంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ , అధికారులతో కలిసి సందర్శించారు. ఆయా కేంద్రాల్లో తిరిగి వరి ధాన్యం తేమశాతం కొలిచి, సంబంధిత రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు ధాన్యం పంటను ఆర బెట్టుకుని కేంద్రాలకు తీసుకువచ్చి, మంచి ధరను పొందాలని తెలిపారు. పచ్చి పంటను కోయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహా రావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, రైస్ మిల్లర్లు, ఆయా కేంద్రాల ఇంచార్జీలు, రైతులు, పాల్గొన్నారు.

# జిల్లాలో 65వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

**సూర్య, నిజామాబాద్**

జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ వేగంగా జరుగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 65వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేశామని వెల్లడించారు. ఎడపల్లి మండలం ఠానాకలాన్, నవీపేట మండలం అభంగపట్నం గ్రామాలలో సహకార సంఘాలు, ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఎంతధాన్యం సేకరణ జరిగింది, ఎన్ని ట్యాబ్ ఎంట్రీలు పూర్తయ్యాయి, గన్నీ బస్తాలు, లారీల కొరత ఏమైనా ఉందా అని కేంద్రాల నిర్వాహకులను అడిగారు. ప్రతి రోజూ ఒక్కో కేంద్రం నుండి కనీసం నాలుగు నుండి ఐదు లారీల లోడ్ ల చొప్పున ధాన్యం నిల్వలు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు పంపించాలన్నారు. ధాన్యం సేకరణ మరింత వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సన్నరకం, దొడ్డురకం వరి ధాన్యం సేకరణకై వేర్వేరుగా మొత్తం 670 కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉంచామని కలెక్టర్ వివరించారు. ఎలాంటి ఇబ్బందులేకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కలిపిస్తూ పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. ప్రతి రోజు సగటున 15వేల నుండి 18వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం సేకరణ జరుగుతోంది, ఈ నెల 7వ తేదీ నాటికే 65వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని వివరించారు. నిబంధనలకు అనుగుణంగా 48 గంటల్లోపు రైతులకు బిల్లుల చెల్లింపులు జరిగేలా వెంటదివెంట ఓపీఎంఎస్ లో డాటా ఎంట్రీ చేయిస్తున్నామని తెలిపారు. సన్న ధాన్యానికి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 2320 ముందుగా చెల్లించడం జరుగుతుందని, అనంతరం రూ. 500 బోనస్ ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ పీ.డీ సాయాగౌడ్, డీసీఓ ఎన్.శ్రీనివాస్ రావు, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం రాజేశ్వర్, స్థానిక అధికారులు, సొసైటీల చైర్మన్ లు, తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ రాసిన రాజ్యాంగం,

# వాల్మీకి రాసిన రామాయణం ఆదర్శం

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ**

**సూర్య, నిజామాబాద్ :**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర ప్రభ ఉత్వం, భారతీయ జనతా పార్టీ నడుస్తుందని నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్య నారాయణ వెల్లడించారు. శుక్రవారం స్థానిక న్యూ అంబేద్కర్ భవన్ లో జరిగిన వాల్మీకి జయంతోత్సవ ముగింపు సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శివకుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను అలవర్చుకోవాలని సూచించారు. సమస్త మానవాళికి శ్రీరాముని జీవిత చరిత్ర ఆదర్శమని, శ్రీరాముని జీవన యనమే రామాయణం అన్నారు. రామా యణ గ్రంథాన్ని రచించిన మహాపురుషుడే వాల్మీకి అన్నారు.ఆ మహనీయుని జయంతి సందర్భంగా విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీసే కార్యక్రమాన్ని తీసుకున్న ఎస్సీ మోర్చా జిల్లా కమిటీని ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు విద్య అనేది ఒక విలువైన సంపద అని విద్యతో పాటు వినయం, విధేయత చాలా ముఖ్యం అని ఎడ్యుకేషన్, హార్డ్ వర్క్, డెసిప్లైన్ ఈ మూడు విద్యార్థుల భవిష్యత్ ను నిర్ణయిస్తాయన్నారు. మన దేశ సంస్కృతి, సంప్రదా



యాలను పాటిస్తూ భవితరాలకు అందించాలని సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థు లకు మెడల్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, బిజెపి నాయకులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, దేవర సంజు, ముత్యాలు, కిరణ్ పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు మేలుల

(మొదటి పేజీ తరువాయి)

దిగుబడి వస్తుందనీ అన్నారు. మొదటి మూడేళ్ళు దిగుబడి రాకపోయినా అంతర్ పంటలు వేసుకోని ఆధాయం సమకూర్చుకోవచ్చు. సబ్సిడీపై మొక్కలను సరఫరా చేయడమే కాకుండా, మొక్కలను పెంచడానికి నాలుగేళ్ళు ఉద్యానశాఖ నిధులను అందిస్తుందనీ, నమ్మకమైన దిగుబడిని ఇచ్చే పంట ఆయిల్ పామ్, ప్రస్తుతం టన్ను రూ. 19,000 రైతుకు అందుతుందని అన్నారు. ఏడాదికి ఎకరాకు 15 నుండి 17 టన్నుల దిగుబడి వస్తుందని, కూలీల అవసరం కూడా పెద్దగా ఉండదని, కోతులు, చీడపీడల బెడద లేదనీ, తుఫాన్లు, వడగళ్ళ వానలకు నష్టపోదనీ, మార్కెట్ కు డోకా లేదని, రైతులు ఎవరు అధైర్య పడవద్దని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగుతో విస్తీర్ణం పెరిగితే రైతులకి ఇబ్బంది కలగకుండా స్థానికంగానే పామాయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తారని, ఆయిల్ ఫామ్ పొలాల చుట్టూ మలబార్ వేప నాటితే అధిక ఆదాయం పొందవచ్చని, అందరు ఒకే రకమైన పంటలను పండించి నష్టపోకుండా, డిమాండ్ ఉండి మార్కెట్ లో అధిక ధర లభించే పంటలను సాగు చేయాలని చెప్పారు. నిజాంసాగర్ ప్రాజెక్టు ద్వారా పుష్కలంగా సాగునీరు అందుతుంది కాబట్టి నీరు అవసరమైన పంట కాబట్టి నీటికి డోకా లేదని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారిని జ్యోతి, బాన్సువాడ డివిజన్ ఏ. డి. ఏ లక్ష్మి ప్రసన్న, బాన్సువాడ డివిజనల్ ఉద్యాన అధికారిని సంతోషి రాణి, ఆయిల్ పామ్ ఏరియా మేనేజర్ మోహన్, బీర్కూర్ మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# పోలీస్ వ్యవస్థకే మచ్చ తెచ్చిన ఎస్.ఐ

(మొదటి పేజీ తరువాయి)

నాగరాజు పై వర్ని పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. నాగరాజు స్టేషన్ బెయిల్ కోరగా దానికిగాను ఎస్సై 50 వేల లంచం అడగగా 20 వేలు ఇస్తానని ఒప్పుకున్నట్లు నాగరాజు తెలియజేశారు. డబ్బులు ఇస్తానని చెప్పి నాగరాజు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో పకడ్బందీ ఏర్పాట్ల మధ్య రెడ్ హాండెడ్ గా, ఆధారాలతో సహా వర్ని ఎస్సై కృష్ణ కుమార్ ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

# మత్స్యకారులపై ప్రభుత్వం కపట ప్రేమ..

**- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి.**

**సూర్య, ఆర్మూర్.**



రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులపై కపట ప్రేమ చూపుతోందని ఆర్మూర్ బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. గతంలో వంద శాతం చేప పిల్లలను విడుదల చేస్తే ఈసారి యాభై శాతం మాత్రమే విడుదల చేయడం దురదృష్టకరమన్నారు. ఆర్మూర్ పట్టణంలోని గుండ్ల చెరువులో శుక్రవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా 55 వేల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మత్స్యకారులకు 75% సబ్సిడీ కింద వాహనాలను అందజేసిందని అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో 27 లక్షల 96 వేల చేప పిల్లలు విడుదల చేయడం జరిగిందన్నారు. సుమారు 190 చెరువులలో చేప పిల్లలను వదిలినట్లు ఆయన తెలిపారు. మత్స్యకారుల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. చేపలు పట్టే కార్మికులకు ప్రభుత్వం ద్వారా లభించే అన్ని పథకాలకు అర్హులని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో గంగపుత్రులే తమకు మద్దతు తెలియజేశారని గుర్తు చేశారు. చెరువులు ఆక్రమణ కాకుండా చూడాలని, కబ్జాకు గురైన చెరువులను సర్వే చేసి స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ అధికారి ఆంజనేయులు, పెంటన్న, కంచెట్టి గంగాధర్, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపూర్ గ్రామంలో ఘనంగా బారెడు పోచమ్మ పండుగ

**సూర్య, బీర్కూర్**



మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో శుక్రవారం రోజు బారడి పోచమ్మ పండుగని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ ప్రతి ఒక్క ఇంటి నుండి బోనం ఎత్తుకొని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి , మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లేని బాబురావు, ఉపసర్పంచ్ నర్సారెడ్డి, గ్రామ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా...

# తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైందని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రక్తదానం చేయడానికి యువత పెద్ద ఎత్తున ముందుకు రావడం జరిగిందని రక్తదాన శిబిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్



పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ రక్తదానం అన్ని దానాల్లోకెల్లా గొప్పదని చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి కి తలసేమియా సికిల్ సెల్ సొసైటీ పురస్కారాన్ని అందజేయడం జరిగింది. 55 వ జన్మదినం సందర్భంగా 55 కేజీల కేక్ కటింగ్ ,అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అత్యధిక యూనిట్ల రక్తాన్ని కామారెడ్డి జిల్లా నుండి తలసేమియా చిన్నారుల కోసం అందజేయడం జరిగిందని ఇప్పటివరకు 4500 యూనిట్లపైగా రక్తాన్ని రెండు సంవత్సరాల కాలంలోనే అందించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డులు నమోదు కావడం జరిగిందని తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారుల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులు మహమ్మద్ జమీల్ అహ్మద్, వెంకటరమణ,పుట్ల అనిల్ కుమార్, వివిధ కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## లింగంపేటలో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారగౌడ్,ఎల్లారెడ్డి ఏంసివైస్ చైర్మన్ జొన్నల రాజు,కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు వంజరి ఎల్లమయ్య, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, కాంగ్రెస్ నాయకులు ఇబ్రహీం,అట్టెం శ్రీను, ఏదుల్, కౌడ రవి,బైరయ్య,బెస్త సాయిలు,జక్షాని రవి కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ కార్యక్రమం

**సూర్య కామారెడ్డి**




ప్రధా నరేంద్ర మోదీ 10 కోట్ల సభ్యత్వం చేపట్టాలని ఒక సంకల్పంతో గత నెల సెప్టెంబర్ 2న చేపట్టిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా డాక్టం పైడి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం, లింగంపెట్ మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి పార్టీ సిద్ధాంతాలు కలిగిన టువంటి వ్యక్తులతో ,భారతీయ జనతా పార్టీ యొక్క అభివృద్ధి నచ్చిన వ్యక్తులతో సభ్యత్వం చేపివ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ అభివృద్ధి చూసి ఎంతోమంది యువత భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరుగుతుంది అలాగే మోడీ అభివృద్ధి చూసి మరింత యువత భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకుని మోదీ మరియు భారతీయ జనతా పార్టీకి కృషి చేయాలని వారు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో లింగంపేట్ యుత నాయకులు క్రాంతి, గ్రామ యువకులు , గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## డాటా సేకరణకు సహకరించాలి

### - మున్సిపల్ కమిషనర్ రాజు

**సూర్య ఆర్మూర్.**

ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో శనివారం నుండి ఇంటింటి సర్వేకు సంబంధించి జరిగే డాటా సేకరణకు ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రాజు ఒక ప్రకటనలో కోరారు. సర్వే బృందం సభ్యులు ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించే సమయంలో మీ కుటుంబాలకు సంబంధించిన ఆధార్ కార్డు, రేషన్ కార్డు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. దీనివల్ల మీ ఇంటికి వచ్చే ఎనుమారేటర్ సర్వేను త్వరగా పూర్తి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. పట్టణ ప్రజలు సహకరించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### పారిశుద్ధ కార్మికులకు దుస్తులు

## పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని, శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, వైస్ చైర్మన్ స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకన్నగారి బాగారెడ్డి, చిట్టెడి సుధాకర్ రెడ్డి, అందే దయాకర్ రెడ్డి, తాటిపాముల లింబాద్రి, మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత అవసరం

**సూర్య- బిక్కనూర్**



విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని, మండల ఇన్చార్జి వైద్యాధికారి దివ్య చెప్పారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవసం మున్న వారికి మందులను పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు చేతులను పరిశుభ్రంగా కడుకోవాలని, నీరు ఎక్కువగా తాగాలని ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సతీష్,ఏఎన్ఎం శ్యామల, ఆశా కార్యకర్త రేణుక, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**సూర్య రాజంపేట**



చిన్నమల్లారెడ్డి గ్రామంలో రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు,చిన్నారులు ఈ వేడుకల్లో పాలుపం చుకున్నారు., స్వీట్లు పంచడం వంటి కార్యక్రమాలు గ్రామంలో విశేషంగా ఆకర్షణగా నిలిచాయి. వేడుకలలో భాగంగా గ్రామ ప్రజలు సేవా కార్యక్ర మాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కమ్మరి సిద్ధ రాములు. గ్రామ యువ నాయకుడు అనుమాల రామ్ కుమార్. మూదం గోపాల్ నరేష్ స్వామి ఏలూరి రాజరత్నం. ఎల్లంరెడ్డి. పాల్గొన్నారు

## హనుమాన్ మందిరాన్ని దర్శించిన మాధవనంద స్వామి

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో శుక్రవారం మాధవ నంద స్వామి హనుమాన్ మందిరాన్ని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్ మందిరం పునర్నిర్మాణం కోసం విచ్చేసిన స్వామి మందిరం చుట్టూ పరిశీలించి విగ్రహ ప్రతిష్టాపన ఎక్కడ ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు తెలియజేశారు. వేద పండితులు రాజు, కృష్ణమూర్తి,ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు మాధవ నంద స్వామికి పాదాభిషేకం చేసి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నిజ్జని రామలింగం,కందుకూరి బాబా గౌడ్,చాకలి రమేష్,తలారి యాదగిరి, బొల్లారం కుమార్,పిట్ల వెంకటి,బంధం సంతు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకులు

**సూర్య, బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంతో పాటు బైరాపూర్ గ్రామంలో శుక్రవారం రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాల ఆవరణలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు, పండ్లను నాయకులు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు మొగులుగొండ, గోపీనాథ్, రాంబాబు, పండరి, సాయిలు ,పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి జన్మదినం

## సందర్బంగా ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్య, పెద్ద కొడపగల్**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్బంగా పెద్ద



కొడపగల్ మండలం వడ్లం గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి వైద్య నిపుణులు హరికిషన్ 62 మందిని పరీక్షించి 26 మందికి కంటి సంబంధిత సమస్యలు ఉన్నాయని గుర్తించారు. వీరికి బోధన్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించడం జరుగుతుందని తెలిపారు. మరో ఇద్దరికీ అత్యవసర చికిత్స కొరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సరోజినీ దేవీ ఆసుపత్రికి రిఫర్ చేస్తామని చెప్పారు. అనంతరం అవసరం ఉన్నా వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ ముదిరాజ్, మల్లప్పపటేల్, బస్వరాజు దేశాయ్, రషీద్, చాంద్ పాషా, శంకర్, శీను, మాజీ సర్పంచ్ మలుగొండ, సుభాష్, మారుతీ, నారాయణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కాశిరెడ్డి, కార్యదర్శి వేణుగోపాల్, జోన్ చైర్మన్ కిషన్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ పనులు సక్రమంగా చేపట్టాలి

### - ఎంపీఓ మలహరి

**సూర్య, లింగంపేట్**



గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు సక్రమ ంగా చేపట్టాలని లింగంపేట్ ఎంపీఓ మలహరి పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. ఆయన శుక్రవారం మెంగారం, బాయంపల్లి,బాణాపూర్ తాండ, బోనాల్,బానాపూర్ గ్రామాల్లో చేపడుతున్న శానిటేషన్ పనులను పరిశీలించి పంచాయతీ రికార్డులు పరిశీలించారు. అనంతరం గ్రామాల్లో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను సందర్శించి కుటుంబానికి ఒక స్టిక్కర్ అతికించి సరైన వివరాలు సేకరించాలని ఎన్యూమరేటర్స్ కు సూచించారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది ఉన్నారు,

# శరవేగంగా ధాన్యం కొనుగోళ్లు

## - ఇప్పటివరకు 65 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి

**సూర్య, ఎడపల్లి**



జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ శరవేగంగా జరుగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఇప్పటికే 65 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేశామని వెల్లడించారు. ఎడపల్లి మండలం ఠానాకలాన్, నవీపేట మండలం అభంగపట్నం గ్రామాలలో సహకార సంఘాలు, ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరణ జరిగింది, ఎన్ని టాబ్ ఎంట్రీలు పూర్తయ్యాయి, గన్నీ బస్తాలు, లారీల కొరత ఏమైనా ఉందా అని కేంద్రాల నిర్వాహకులను ప్రశ్నించగా, ఎలాంటి సమస్యలు లేవని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, ప్రతి రోజు ఒక్కో కేంద్రం నుండి కనీసం నాలుగు నుండి ఐదు లారీల లోడ్ ల చొప్పున ధాన్యం నిల్వలు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ సూచించారు..ఈ సందర్భంగా స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్ లో సన్నరకం, దొడ్డురకం వరి ధాన్యం సేకరణకై వేర్వేరుగా మొత్తం 670 వరకు కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచామని కలెక్టర్ వివరించారు. ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కలిపిస్తూ, పకడ్బందీ పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు., ఈ నెల 7 వ తేదీ నాటికే 65 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని వివరించారు. నిబంధనలకు అనుగుణంగా 48 గంటల్లోపు రైతులకు బిల్లుల చెల్లింపులు జరిగేలా వెంటది వెంట ఓపీఎంఎస్ లో డాటా ఎంట్రీ చేయిస్తున్నామని తెలిపారు. రైతులకు సన్న ధాన్యానికి సంబంధించి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 2320 ముందుగా చెల్లించడం జరుగుతుందని, అనంతరం రూ. 500 బోనస్ ను కూడా ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ పీ.డీ సాయాగౌడ్, డీసీఓ ఎన్.శ్రీనివాస్ రావు, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం రాజేశ్వర్, స్థానిక అధికారులు, సొసైటీల చైర్మన్ లు, తదితరులు ఉన్నారు.

## హౌస్ లిస్టింగ్ పక్కాగా పూర్తి చేయాలి

### - కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య, కామారెడ్డి బ్యూరో -**



ఏ ఒక్క ఇల్లు కూడా వదలిపెట్టకుండా హౌస్ లిస్టింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రోజున కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటింటి సమగ్ర సర్వే కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో చేపట్టిన హౌస్ లిస్టింగ్ పనులను వెంటనే పూర్తిచేయాలని అన్నారు. హౌస్ లిస్టింగ్ చేసి ప్రతీ ఇంటికి స్టిక్కరింగ్ చేశారా, లేదా అనేవి మండల ప్రత్యేక అధికారులు పరిశీలించాలని తెలిపారు. ప్రతీ వి. ఐ. పి. ఇళ్లు లిస్టింగ్ చేశారా, లేదా అనేది కూడా పరిశీలించాలని అన్నారు. ఎన్యుమరేషన్ బ్లాక్ గ్రామ పంచాయతీల వారీగా నిర్వహించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న హౌస్ లిస్టింగ్ పనిని త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఇంటింటి సమగ్ర సర్వే పనులను కూడా చేపట్టి ప్రతీ అంశం వారీగా, ప్రతీ వ్యక్తి యొక్క సమాచారాన్ని బుక్ లెట్ ప్రకారం సేకరించాలని తెలిపారు. మండలాల వారీగా హౌస్ లిస్టింగ్ వివరాలను సేకరించి సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ లు రంగనాథ్ రావు, ప్రభాకర్, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## త్రిలింగేశ్వరాలయ అభివృద్ధి కోసం ఆర్డీవోకు వినతి

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డి పేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో గల అతి పురాతన ఆలయమైన త్రిలింగేశ్వర ఆలయం అభివృద్ధి కోసం శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఆర్డీవో లింగంపల్లి గ్రామానికి వచ్చిన సందర్భంగా ఆర్డీవో ను కలిసి ఆలయాం అభివృద్ధి కి కావల్సిన సౌకర్యల గూర్చి వినతి పత్రాన్ని అందజేశారు. ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలొ ఆలయ కమిటీ అద్యక్షుడు దత్తు, తాండూర్ సోసైటీ అద్యక్షులు గంగారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు రాంచంద్రా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, మురళి గౌడ్, లక్ష్మణ్, తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

**సూర్య, ఎల్లారెడ్డి**




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. హ్యాపీ బర్త్డే ఇంగ్లీష్ అక్షరాల ఆకారంలో కూర్చుని వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు,కాస్మెటిక్ చార్జీలు పెంచి వారి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ యం శ్రీనివాస్, జూనియర్ ప్రిన్సిపల్ సాయిలు, శ్రీరామ్,కిషోర్,భాస్కర్ పాల్గొన్నారు.

## లభించిన యువకుడి ఆచూకీ

**సూర్య, ఎడపల్లి**



నవంబర్ 2వ తేదీ నుండి కనబడకుండా పోయిన ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామ యువకుడు సత్యసాయి (19) ఆచూకీ లభించింది. యువకుడు చిత్తూరు జిల్లాలో ఉన్నట్లు గుర్తించారు. చిత్తూరు పోలీసులతో మాట్లాడిన ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి యువకుడ్ని వాళ్ల బంధువులకు అప్పగించేలా సహాయపడ్డారు. తమ కుమారుడి ఆచూకీ లభించేలా సహాయం చేసిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ తో పాటు ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డికి తండ్రి కంటే వెంకటేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## తాండూర్ కిచ్చన్నపేట సహకార సంఘంను రెండు సంఘాలుగా విభజన చేయాలి

### - ఆత్మకూర్‌లో నూతన సోసైటీ ఏర్పాటు చేయాలి

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డి పేట్ మండలంలోని తాండూర్ కిచ్చన్నపేట సహకార సంఘంను రెండు సంఘాలుగా విభజన చేయాలని కోరుతూ నాగిరెడ్డిపేట్ మండల మాజీ జడ్పీటీసీ ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి నిజామాబాద్ డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ... తాండూర్ కిచ్చన్నపేట సహకార సంఘం పరిధిలో సుమారు17గ్రామపంచాయతీలసంఘం చాలా పెద్దదిగా ఉన్నందున సంఘ సేవలు పొందుటకు రైతులకు చాలా ఇబ్బందిగా ఉందని, కనుక ఆత్మకూరు గ్రామాన్ని ప్రధాన కేంద్రంగా చేసుకొని ఆత్మకూరు,ఎర్రారం,జలాల్ పూర్, మాసానిపల్లి ఆచ్చాయపల్లి, రామక్కపల్లి, మాటూరు గ్రామాలను కలుపుకొని నూతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ప్రస్తుతం తాండూర్ సహకార సంఘంలో ఏడు గ్రామాల సభ్యులు 1160 మంది ఉన్నారని తెలిపారు.ఆత్మకూరు గ్రామంలో సంఘం ఏర్పాటు చేసినట్లయితే 100 మెట్రిక్ టన్నుల గోదాం , ఒక ఎకరం ఒక గుంట స్థలం ఉందని డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డికి ఆయన కోరారు.

## తేమ స్థాయి కారణంగా అవాంతరాలు

### - అరగొండ పిఏసీస్ కేంద్రంలో కొనుగోలు ప్రారంభం.

**సూర్య, రాజంపేట**



రాజంపేట మండలంలోని అరగొండ గ్రామ లోని పిఏసీస్ కేంద్రంలో వరి కొనుగోలు ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదు. వరి కుప్పల తేమ స్థాయి నిర్దిష్ట ప్రమాణానికి తగ్గి 17% లోపు తేమ ఉన్నప్పుడే కొనుగోలు మొదలవుతుందని అధికారులు తెలిపారు. తేమ స్థాయిలో తగ్గింపుల కోసం రైతులు సహకరించాల్సిన అవసరం ఉంది.అనంతరం రాజంపేట P.P.C (పర్చేజ్ ప్రాసెసింగ్ సెంటర్ ను కూడా అధికారులు సందర్శించి అక్కడి పరిస్థితులు పరిశీలించారు. వరి ధాన్యానికి తగిన ప్రమాణాలు సాధించిన వెంటనే కొనుగోలు ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమం లో mro అనిల్. తదితరులు పాలుగోన్నారు..

## ఉత్సవాలకు సర్వ దేవతల ఆహ్వానం

**సూర్య, భీమ్‌గల్**



ప్రముఖ పుణ్య క్షేత్రం అయిన నింబాచల క్షేత్రం పై ప్రారంభం అయిన శ్రీవారి బ్రహ్మోత్సవాలకు శుక్రవారం సర్వ దేవతలకు ఆహ్వానం పలికారు. సకల దేవతలందరిని సావధాన చిత్తులై ద్వజ రోహణము మొదలుకొని చక్రతీర్థము వరకు మహోత్సవమునకు వచ్చి స్థిరులై ఆజ్ఞా బుద్దులు కావాలని కోరారు. క్షేత్రం పై శ్రీవారి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల ప్రారంభ సంకేతముగా ఉదయం స్వామి గర్భాలయం లో విశ్వక్షేన పూజ, అఖండ దీపారాధన నిర్వహించారు.యాగశాల శుద్ధి కొరకు పుణ్యహవచనము, శ్రీ లక్ష్మీ నరసింహునికి రక్షా బంధనము, ఉత్సవమునకు ప్రధానాంగమైన అంకురార్పణ జరిపారు. మహోత్సవంలో తొలి భాగమైన అంకురార్పణ కొరకు పుట్టమన్ను సేకరణ కొరకు భూవరాహ పూజ అంతకు ముందు కమల పుష్కరిణి పై గణపతి పూజ, యమునా పూజలు నిర్వహించారు. అనంతరం దివ్య మంత్రములతో ధ్వజా రోహణము నిర్వహించి సకల దేవతలను ఆహ్వానించారు. గరుడ పటమును అర్చకులు గుడి ద్వజ స్తంభం వద్దకు మంగళ వాయిద్యములతో, వేదోచ్చరణ మంత్రములచే గరుడ పటమును ద్వజ స్తంభంపై ఆరోహణము జేశారు. గరుడునికి నివేదన చేసిన గరుడ ముద్దలను సంతానం లేని స్త్రీలకు పంపిణీ చేశారు. గరుడ ముద్దలు భక్తితో స్వీకరించిన సంతానం లేని స్త్రీలు శ్రీ లక్ష్మీ నరసింహుని కృపతో సంతానవంతులు అవుతారని నమ్మకం. ద్వజరోహణం నుండి ఉత్సవాల ముగింపు వరకు నిత్యం హోమం, బలిప్రధానం నిర్వహిస్తారు. బలి గ్రహీత దేవతలైన ( గర్భాలయం ఉన్న దేవతలు మొదలుకొని ) గరుడ, బ్రహ్మ, ఇంద్ర దృష్ట్య దిప్కాలకులకు, కుముదాదులకు బలిప్రధానము గావించారు. ద్వజారోహణము మొదలు కొని చక్రతీర్థము వరకు ప్రతి రోజు నవాహ్నిక సిద్ధికై బలిప్రధానము నిర్వహిస్తారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**సూర్య, నాగిరెడ్డిపేట్**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ సభ్యులు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రయాణిస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు సొసైటీ అధ్యక్షులు గంగారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, షాహెద్ పాష, సురేందర్ గౌడ్, శ్రీ రాంగౌడ్, లక్ష్మణ్, ఇమామ్, సాయ గౌడ్, ఖలీమ్, నాగేష్,తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**సూర్య, మాక్లూర్**



మండల కేంద్రంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సిఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒకరికొకరు కేకులు తినిపించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,విండో చైర్మెన్ అశోక్,గంగాధర్ గౌడ్,దయాకర్ రావు,వెంకటేశ్వర్ రావు,భరత్,విఠల్,గోవర్ధన్,ప్రవీణ్,ఖలీల్ పాషా,దేవన్న,స్వామి,సికిందర్,జైల్ సింగ్,భాస్కర్,శ్రీనివాస్, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వరి ధాన్యం దేశానికే బ్రాండ్ అంబాసిడర్

## - పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి

**సూర్య- బిక్కనూర్**

రాష్ట్రంలో పండుతున్న వరి ధాన్యం దేశానికి బ్రాండ్ అంబాసిడర్ లాంటిదని, రాష్ట్ర పౌరస రఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దేవేంద్ర సింగ్ చౌహన్ చెప్పారు. శుక్రవారం మండలం లోని జంగంపల్లిలో సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యపు కొను గోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించ పరిశీలిం చారు. ఈ సందర్భంగా రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వరి ధాన్యం పచ్చిగా ఉన్నప్పుడే కొనుగోలు కేంద్రానికి తీసుకు వస్తు న్నారని, దీనివల్ల బియ్యం దెబ్బతిని రాష్ట్రానికి ఉన్న బియ్యపు బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటుందని, రైతులు పంట పూర్తి అయిన తర్వాతే, పూర్తిగా ఎండిన తర్వాతే కొనుగోలు కేంద్రానికి తీసుకురా వాలని సూచించారు. రాష్ట్ర రైతులు పండించిన బియ్యాన్ని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారానిరుపేద



కుటుంబాలకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఉత్పత్తితో పాటు క్వాలిటీ ను కూడా పెంచడం జరిగిందని తెలిపారు. మిల్లర్లకు వారి గత సి.ఏం.ఆర్. పని తీరును బట్టి పారదర్శకంగా ధాన్యం కేటాయిం చడం జరుగుతుందని తెలిపారు. మిల్లర్లు ఎలాం టి అపోహలు,అనుమానాలు పెట్టుకోకూడదని తెలిపారు. మిల్లర్ల సహకారంతో ధాన్యం సేకరైం చడం మిల్లింగ్ చేయడం జరుగుతున్నదని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెంద వద్దని, రైతుల వద్దకే ప్రభుత్వం కొనుగోలుకు వస్తుందని, వరి కొనుగోలు జరిగిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయబడుతాయి అన్నారు. సన్న వడ్లకు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, విక్టర్,ఆర్డీఓ రంగనాథ్ రావు,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్,ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహరావు, జిల్లా సహకార అధికారి రాంమోహన్,జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్,జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, డిసిసిబి ఉమ్మడి జిల్లా డైరెక్టర్ గాండ్ల సిద్ధ రాములు, మండల వ్యవసాయ అధికారిని రాధారెడ్డి అధికారులు రైతులు పాల్గొన్నారు

## రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**సూర్య మోర్తాడ్**



మండల కేంద్రంలో గల కస్తూర్బా పాఠశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 50 వ జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా పి సి సి అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్ పాల్గొన్నారు. కళాశాల విద్యార్థినిల సమక్షంలో మండల నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను సంతోషంగా జరుపుకున్నారు. వేణుగోపాల్ యాదవ్ చేతుల మీదుగా విద్యార్థినిలకు ఎగ్జామ్స్ పాడ్స్, పెన్నులు, పండ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల రాములు, డి సి సి బి డైరెక్టర్ మోత్కూ భూమన్న, పుప్పాల అశోక్, వై శ్రీ గంగారెడ్డి, శివలింగు శ్రీనివాస్, గిర్మాజీ గోపి, గడ్డం అనీల్, శెట్పల్లి ఆనంద్, గిర్మాజీ గంగాధర్, రాజ్ పాల్, మామిడి శ్రీనివాస్, నవీన్, సాయి ప్రసాద్, నవీద్, అంజాద్, రాజేంద్రప్రసాద్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## చేప పిల్లల పంపిణీ

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లాలోని నర్సిల్లబాద్ మండలం లోని మిర్జాపూర్ గ్రామ పరిధిలోగౌన్ ట్యాంక్ లో,మల్లెకుంట చెరువులో 1,52, 115 ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగింది. వాటి ఒక సైజ్ 80-100mm గల చేప పిల్లలను చెరువులో వదలడం జరిగిందని జిల్లా అధ్య క్షులు గాదం సత్యనారాయణ తెలిపారు. తూకం వేసి నాణ్యత చూసి చెరు వులో వదలడం జరిగింది.శుక్రవారం జరిగిన పిల్లల విడుదల కార్యక్రమం లో సంఘం అధ్యక్షులు దొబ్బెర గంగాధర్, పుషికేల శ్రీనివాస్, డైరెక్టర్లు రుద్రారం గంగాధర్,ఉష్కల హనుమాన్లు, ఉషికల శ్రీనివాస్, పల్లికొండ పోశెట్టి, సభ్యులు దొబ్బల రాములు, ఏలబోయి దొబ్బల గంగారాం, పల్లి కొండ మహేందర్, భూమా బోయి శంకర్, దొబ్బల శంకర్, మాజీ సర్పంచ్ బుద్ధ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగిలి సురేష్, లు కలిసి జిల్లా అధ్యక్షులు గాదం సత్యనారాయణతోచేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగాఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గాదం సత్యనారాయణ ను ఘనంగా సన్మానించినట్లు పట్టణ అధ్యక్షులు మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పరామర్శించిన బిజెపి జిల్లా నాయకులు

**సూర్య, ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బిజెపి సీనియర్ నేత పామయ్యగారి రమేష్ గౌడ్ గత రెండు సంవత్సరాలుగా అనారోగ్యం కారణంగా హైద్రాబాద్ లో చికిత్స పొంది ఇటీవల ఎల్లారెడ్డి కి రావడం తో విషయం తెలుసుకున్న జిల్లా బిజెపి నాయకులు మర్రి బాల కిషన్,బత్తిని దేవేందర్, ఎల్లారెడ్డి మండల నాయకులు కుసుల కంటి సతీష్ నాయి , అగల్ దివిటి రాజేష్ ,లు గురు వారం కలిసి పారమర్శించారు,ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు బిజెపి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా అన్నదానం

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి పట్టణంలోని రైల్వే స్టేషన్లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆదే శాల మేరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన డిసిసి అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొ నారు.రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం పట్టణంలోని గవ ర్నమెంట్ ఆసుపత్రి వద్ద రోగులకు పండ్లు పంపిణీ చేసి అన్నదానం చేశాము.ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి చేసి చూపించా మన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస శ్రీనివాస్ రావు తో పాటు అధ్యక్షులు పండ్ల రాజు మండల అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు పంపరి లక్ష్మణ్,పంతులు శ్రీనివాస్, దోమకొండ శ్రీనివాస్, కౌన్సిలర్ షేరు,ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని 44వ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దోమకొండ మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన కోడిప్యాక స్వామి గౌడ్ (44) అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్వామి గౌడ్ మండలంలోని తిప్పాపూర్ కల్లు డిపోలో పనిచేస్తూ స్వగ్రామానికి తిరిగి వెళుతుండగా అంతంపల్లి శివారులో 44వ జాతీయ రహదారిపై తాను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహన టైరు పేలడంతో జాతీయ రహదారి పక్కన ఉన్న రేలింగ్ కు ఢీకొనడంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు, ఈ మేరకు మృతుడి భార్య భావన ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు.

## కాటేపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం

**సూర్య, పెద్ద కొడపగల్**



పెద్ద కొడపగల్ మండలం కాటేపల్లి గ్రామంలో శుక్రవారం పశు సంవర్ధ శాఖ జిల్లా అధికారి సూచన మేరకు ఉచిత పశువైద్య శిభిరం నిర్వహిం చారు. పశు వైద్య శాఖధికారి డాక్టర్. మని కుమార్ ఈ సందర్బంగా గ్రామంలోని 226 ఆవులకు, 167 గేదెలకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేశారు. పసు వైద్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టుతున్న వైద్య శిభిరల ను గ్రామాల్లోని పశువుల కాపారులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మని కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జె. సురేష్, గోపాలమిత్రకు ఎం.రవి, గంగారాం, రాజారెడ్డి, గ్రామపెద్దలు, పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం పుట్టినరోజు వేడుకలు

**సూర్య, బోధన్**

నిజామాబాద్ జిల్లా సాలూర మండల కేంద్రంలో సాలూర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంధర్నా రవి,సాలురా గ్రామ పార్టీ అధ్యక్షులు అల్లే జనార్దన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లే రమేష్ గారు, కేజీ గంగారాం, క్యాంపు శీనన్న, సోక్కం రవి, లక్ష్మణ్, నాగరాజు, ఇల్తేపు రమేష్, దేవదానం, గౌస్,బుద్దే లక్ష్మణ్, రాజు ఎంపీటీసీ రమేష్, మండల వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## సర్వేకు ప్రజలు సహకరించాలి

**సూర్య, భీమ్‌గల్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన సామాజిక,ఆర్థిక,విద్య , ఉపాధి ,కుల (సమగ్ర కుటుంబ) సర్వే కొరకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని భీమ్‌గల్ మండల తహసీల్దార్ షబ్బీర్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగుల సంతోష్ కుమార్ కోరారు.బుధవారం మండల ఎంపీడీఓ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....సర్వే ద్వారా సేకరించిన వివరాలు గోప్యంగా వుంటాయని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని,అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం వివిధ సంక్షేమ పథకాలకు ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.మండలం పరిధిలో 27 గ్రామ పంచాయితీలో 14238 ఇళ్లు ఉన్నాయని,వాటి సంఖ్య ఇంకా పెరుగచ్చని అన్నారు.125 ఎన్నిమరేషన్ బ్లాక్స్ ఏర్పాటు చేశామని,1 ఎన్యుమెరెటర్ 100 నుండి 200 వరకు ఇళ్లు కేటాయించామని తెలిపారు.ఎన్యుమెరెటర్ గ్రామ పంచాయితీ కార్యదర్శిలు ,ప్రభుత్వ టీచర్లు ,అంగన్వాడీ ఉద్యోగుల ను నియమించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సర్వే కి వచ్చే ఇళ్లకు ఒక రోజు ముందే సమాచారం ఇస్తామని , 75 రకాల ప్రశ్నలు ఉంటాయని, ఇంటి సభ్యుడు చెప్పిందే రాసుకుంటారని, ప్రజలు అందుబాటులో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ , సీనియర్ అసిస్టెంట్ ప్రిన్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి ఎంపీడీవో బాధ్యతలను చెప్పట్టడం తో శుక్ర వారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయి బాబా కార్య కర్తల తో కలిసి ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన అతికారపు ప్రకాష్ కు శాలువాతో సన్మానం చేసి పూల భోకే అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి నుండి జరిగే కులగనలలో భాగంగా ఎల్లారెడ్డి మండల గ్రామ కమిటీ వారిని చేర్చాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ అధ్యక్షులు సంతోష్ అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా ఆశ మొల్ల, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నాగం , యూత్ జనరల్ సెక్రెటరీ మహిపాల్ , సుధాకర్ ,మహేందర్,రాజు, సాయిబాబా గౌడ్ , వెంకట్ పట్టణ యూత్ అధ్యక్షులు సిద్దు , దుంపల శంకర్ పాల్గొన్నారు.

## సిఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై పిర్యాదు

**సూర్య మాక్లూర్**



సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్య లు చేసిన సిబి సురేశ్ పై మాక్లూర్ ఠాణాలో మండల కాంగ్రెస్ నాయకులు పిర్యాదు చేశారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాట్లా డుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఇకపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే నీ నాలుక కొస్తామని సురేశ్ ను హెచ్చరించారు.రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి అభి వృద్ధి చేస్తుంటే ఇలాంటి కొందరు సన్నాసులు తప్పుడు కూతలు కుస్తున్నా రని పేర్కొన్నారు.తప్పుడు కూతలు కూసిన సురేశ్ ను అరెస్టు చేసి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు ఎస్ఐ రాజశేఖర్ కు పిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,గంగాధర్ గౌడ్,అశోక్,దయాకర్ రావు,వెంకటేశ్వర్ రావు,రాజు,గోవర్దన్, హాలీమ్, రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి స్టికర్ తప్పనిసరి వేయాలి

**సూర్య, భీమ్‌గల్**



భీమ్‌గల్ మున్సిపల్ కేంద్రంలో ప్రతి ఇంటికి తప్పనిసరిగా స్టికర్ అతికించాలని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. శుక్రవారం భీమ్‌గల్ పట్టణంలోని ఏడవ వార్డ్ లో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ కుటుంబ సర్వే ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ఇంటింటికి స్టికర్ వేయాలని ఆదేశించారు. స్టికర్ వేసిన ఇంటి యజమానులను ప్రశ్నించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది కి పలు సూచనలు చేశారు. నేటి నుండి స్టికర్ వేసిన ప్రతి ఇంటికి వెళ్లి సర్వే పక్కాగా చేయాలని తెలిపారు. తహసీల్దార్ మొహమ్మద్ షబ్బీర్, ఎంపీడీఓ సంతోష్ కుమార్, మున్సిపల్ కమీషనర్ రామకృష్ణ, మేనేజర్ నరేందర్ సిబ్బంది ఉన్నారు.

# మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**సూర్య కామారెడ్డి**

ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న పరిస్థితుల దృష్ట్యా ప్రతి మహిళ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సిహెచ్ విఆర్ఆర్ వరప్రసాద్ తెలిపారు. నవంబర్ 9వ తేదీన న్యాయ సలహా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కామారెడ్డి సాందీపని డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయ సేవాధికార సంస్థ చట్టం 1987లో తీసుకువచ్చినప్పటికీ 1995 నుంచి ఆచరణలోకి వచ్చిందని ఆయన అన్నారు. విద్యార్థి దశలోనే మహిళ, చిన్నపిల్లలు, వయోవృద్ధులు వరకట్నం చట్టం, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కొత్తగా వచ్చిన చట్టాలపై, చట్టాలలోని మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించడం, లోకదాలతో నిర్వహించి కేసులను రాజీ కుదురుచడం అర్హులకు ఉచిత న్యాయ సేవలను అందించడం జరుగుతుందని అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యాయ సహాయం కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని అన్నారు. విద్యార్థులు యువత అంతర్జాలాన్ని సక్రమ మార్గంలో సద్వినియోగం చేసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ నాగరాణి, సందీపనీ విద్యా సంస్థల చైర్మన్ హరిస్మరన్ రెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మాయా సురేష్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మోహన్ రావు, డిఎల్ఎస్ఏ సూపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి, సిబ్బంది కాజా సామ్యూల్యా ఖాన్, పి ఎల్ వీలు, సీఎం వీలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల బాధలకు కారకులు గత ప్రభుత్వమే బాధ్యత

**- డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి**

**సూర్య, నిజామాబాద్ :**



మూసి ప్రక్షాళనకు 1000 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉన్నాయని, మాజీ సర్పంచులకు ఇవ్వాల్సిన బిల్లులు ఇవ్వడం లేదని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉందని డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అన్నారు. మూసి ప్రక్షాళనకు ఖర్చు అంచనా వేయలేదని ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ల బిల్లుల ఆలస్యానికి కారణం ఎవరో ఒక్కసారి ఆలోచించాలని సూచించారు. సిఎం రేవంత్ రెడ్డి జన్మదినం జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 2సంవత్సరాలు సర్పంచులకు బిల్లులు పెండింగ్లో పెట్టి, ఇప్పుడు  మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సర్పంచుల సమస్యల పట్ల చిత్తశుద్ధి ఉందని  సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని తెలిపారు. మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి సర్పంచుల సమస్యలకు కారణం ఎవరో తెలిసికూడా అబద్ధాలు మాట్లాడడం సరైనది కాదని, నిజాలు ఏంటో సర్పంచ్ల సమస్యలకు కారకులు ఎవరు ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. అదేవిధంగా బిజెపి నాయకులు గత నాలుగు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రతి పథకంపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీపై బురద చల్లలానే ఆలోచనతో దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో సమర్థవంతమైన నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాజకీయాలలో అత్యున్నత చాతుర్యం కలిగిన మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ అంతారెడ్డి రాజారెడ్డి, ఐడిసిఎంఎస్ చైర్మన్ తారాచంద్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, జిల్లా సేవా అధ్యక్షులు సంతోష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన మోటార్ సైకిల్ లాంచింగ్

**సూర్య కామారెడ్డి**




కామారెడ్డి పట్టణంలోని ఈ వీకే మోటార్స్ సంస్థ అద్భుతం సృష్టించింది. ఈవీకే మోటార్స్ ఎండి ఆరిఫ్ అంగడి బాబా మాట్లాడుతూ EVKమోటర్ షోరూంను ప్రారంభించుకొని రెండు నెలల కాలంలోనే ఎంత అద్భుతంగా పేరు తెచ్చుకోవడం జరిగిందని, ఈరోజే కొత్త సూపర్ ఎక్సెల్ మోటార్ సైకిల్ వాహనం తీసుకురావడం జరిగిందని. బ్యాటరీ చార్జింగ్ ద్వారా నడిచే సరికొత్త వాహనమని ఇప్పుడున్న కాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగవద్దని  బ్యాటరీ చార్జింగ్ ద్వారా నడిచే సరికొత్త వాహనాలు తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. మాషో రూమ్లలో దీని రేటు 1 లక్ష 10 వేల రూపాయలకు ఇవ్వడం జరుగుతుందని, మీకు దీనికి ఫైనాన్స్ అవకాశం కూడా కల్పించడం జరిగిందని తెలిపారు. ద్విచక్ర వాహనం మార్చుకుని అవకాశం ఉందని ఇట్టి అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, కామారెడ్డి జిల్లా ప్రజల కొరకు నేను అంగడి బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని అది అద్భుతంగా నడుస్తుందని, నేను ఏది చేసినా ప్రజల యొక్క సౌకర్యం సౌలభ్యం కోసం చేయడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పుడున్న రోజులలో రోజుకు 200 రూపాయల చొప్పున నెలకు 6 వేల రూపాయలు అవుతుందని సంవత్సరానికి 72 వేలు రూపాయలు ఆదా చేసుకోవచ్చని అన్నారు. ఒకసారి వాహనం స్టార్ట్ చేస్తే 120 కిలోమీటర్లు వెళ్తుందని అన్నారు. ఇలాంటి అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకొని  మా షోరూమ్ కు రాగలరని కోరారు.

## మత్తు పదార్థాల నియంత్రణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్

**- నార్కోటిక్స్ డిఎస్పి సోమనాథం**

**సూర్య ఆర్మూర్.**




గంజాయి మత్తు పదార్థాల నివారణ కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు నార్కోటిక్స్ డిఎస్పి సోమనాథం అన్నారు. ఆర్మూర్ మండలంలోని చేపూర్ గ్రామ శివారులో గల క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడం కోసం, నేర ప్రవర్తనలను అరికట్టేందుకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నియంత్రణ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి నిత్యం నిఘా పర్యవేక్షణ జరుగుతుందన్నారు. యువతను అప్రమత్తం చేసి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేందుకు సూచనలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు విద్యాసంస్థలు, కళాశాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ విషయంలో ప్రజలు సహకరించి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలపై సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ విద్య సంస్థల సెక్రటరీ అల్జాపూర్ దేవేందర్, ప్రిన్సిపల్ ఆర్కే పాండే, ఆర్మూర్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఇంద్రకరణ్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భీమ్‌గల్‌లో సీఎం జన్మదిన వేడుకలు

**సూర్య ,భీమ్‌గల్**



భీమ్‌గల్ మండల కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షులు బొదిరే స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కేక్ కట్ చేసి సీఎం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలను ఇంకా ఎన్నో జరుపుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు జేజే నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట రమేష్, ఎస్సీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు అనంత్ రావు, గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, అవినాష్, మహేష్, రాజేష్, శివ క్రాంతి, చరణ్, నవీన్, శ్రీనివాస్, కిషన్, సురేష్, నవీద్, అజార్, ముత్తన్న, సేవాలాల్, సాయిబాబా, మీరజ్, భూషణ్, నారాయణ, రత్నం, గంగాధర్, జలం తదితరులు ఉన్నారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత

**సూర్య, ఎడపల్లి**

ఎడపల్లి మండలం తానాకాలన్,రెంజల్ మండలం నీలా, బోధన్ రూరల్ పెగడపల్లి, ఊట్పల్లి గ్రామాలలో విద్యుత్ మరమ్మతులకై నేడు శనివారం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేయునట్లు శుక్రవారం ఎడపల్లి మండల విద్యుత్ సబ్ డివిజన్ అధికారి ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., సాయంత్రం ఐదు తర్వాత విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని ప్రజల సహకరించాల్సిందిగా కోరారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య కామారెడ్డి**



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 55వ పుట్టినరోజు సందర్భంగా జిల్లా కాంగ్రెస్  అధ్యక్షులుకైలా శ్రీనివాస్ జిల్లా యూత్ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా యువజన అధ్యక్షులు మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజా సేవలో ఉంటూ ప్రజల మధ్య తిరిగే నాయకుడని జడ్పిటిసి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రిగా 20ఏండ్లలో ఎంతో కష్టపడి సమర్థవంతంగా పదవులు నిర్వహించి ఉన్నతమైన ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి  బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎన్నో పథకాలను అమలు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో కైలా శ్రీనివాసరావు తో పాటు పట్టణ అధ్యక్షుల పండ్ల  రాజు,గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్స్ కృష్ణమూర్తి, చాట్ల వంశీ, రాజమణి గణేష్, నీమ్మ మోహన్ రెడ్డి, కారంగుల అశోక్ రెడ్డి,గోనే శీను,పంతులు శీను,గూడెం శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిల్లర్ కోయల్కర్ కన్నయ్య, లక్క పత్రి గంగాధర్ దోమకొండ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం గోకుల్ సేన ఆధ్వర్యంలో 10న సదర్ సమ్మేళనం

**సూర్య కామారెడ్డి**



గోకుల్ సేన ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా సదర్ సమ్మేళనం నిర్వహించడం జరుగు తుంది. జిల్లా కేంద్రంలో ఈ ఆదివారం 10 తేదీనాడు సదర్ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంద ని కుమ్మల లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా యాదవ సంఘం యువ నాయకుడు కుంభాల లక్ష్మణ్ గోకుల్ సేన నాయకులు మాట్లాడుతూ సదర్ పండగ అనేది పురాతనమైన పండుగ యాదవ సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రతి సంవత్సరం దీపావళి తర్వాత నిర్వహించుకునే ఒక పండుగ దీనిని ఇప్పటివరకు హైదరాబాద్ కేంద్రంలోని యాదవ సోదరులు నిర్వహించే వారు మొదటిసారిగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో గోకుల్ సేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సదర్ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంది.జిల్లా కేంద్రం నుంచి యాదవ సోదరులు మరియు జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని గోకుల్ సేన తరపున కోరడం జరుగుతుంది. ఈ సమ్మేళనం ఆదివారం సాయంత్రం 5  గంటలకు వీక్లీ మార్కెట్ నుండి ప్రారంభం అవుతుంది.. జిల్లా కేంద్రం పలు కూడలి వెంట ఈ యాత్ర కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో కుంభాల లక్ష్మణ్ యాదవ్, కన్నబోయిన వెంకటి యాదవ్,, భాను యాదవ్, రమేష్ యాదవ్, రాజు,యాదవ్, కిరణ్ యాదవ్, శేఖర్ యాదవ్ మురళి యాదవ్,,నరేందర్ యాదవ్,,రాకేష్ యాదవ్, ప్రకాష్ యాదవ్,రాజేష్ యాదవ్,వంశి యాదవ్,రామ్ యాదవ్పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణంలోని గూడెం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ పరిశీలించారు . అనంతరం పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేశారు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, సక్రమంగా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు హరీష్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి కౌన్సిలర్ నీలకంఠం తదితరులు ఉన్నారు.